ఘటనలో గాయపడిన నాలుగేండ్ల చిన్నారి రియా

చిన్నారి కాలికి అయిన గాయం

ఎమ్మెల్యే పీఏ కార్ రాష్ డ్రైవింగ్

- ఒక్కసారిగా దూసుకురావడంతో అదుపుతప్పిన బైక్
- కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి తీవ్రగాయాలు
- బర్త్ డే నాడే దెబ్బలతో దవాఖాన పాలైన నాలుగేళ్ల చిన్నారి
- గర్భిణికి త్రుటిలో తప్పిన ప్రమాదం

మంచిర్యాల, జూలై 5(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : మంచిర్యాల జిల్లా చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పీఏ రమణారావు కారు డ్రైవర్ రాష్ డ్రైవింగ్‌తో ద్విచక్రవాహనం అదుపుతప్పి పడిపోగా, భీమారం మండలానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త రేణికుంట్ల అశోక్ కుటుంబ సభ్యులకు తీవ్రగాయాలయ్యాయి. గత నెల 29న అశోక్ కూతురు నాలుగేళ్ల రియా పుట్టిన రోజు ఉండగా, షాపింగ్ కోసమని కుటుంబంతో సహా బైక్‌పై బయటికి వచ్చాడు. ఉదయం 11.30 గంటల సమయంలో మంచిర్యాలలో ఎమ్మెల్యే వివేక్ నివాసం ఉండే ప్రధాన రహదారి మీదుగా వెళ్తుండగా ప్రశాంత్ ఫర్నీచర్ గల్లీలో నుంచి ఒక్కసారిగా ఎమ్మెల్యే పీఏ రమణారావు కార్ రోడ్డు మీదకు దూసుకొచ్చింది. ఈ క్రమంలో బైక్ అదుపుతప్పి కిందపడింది. ఈ ఘటనలో అశోక్ చేయి విరిగిపోగా, రియాకు తీవ్రగాయాలయ్యాయి. గర్భిణిగా ఉన్న అశోక్ భార్యకు త్రుటిలో ప్రమాదం తప్పింది. బైక్ కింద పడిపోవడం చూసి కూడా రమణారావు కనీసం అక్కడ కారు ఆపకుండా వెళ్లిపోయారని బాధితుడు చెబుతున్నాడు. వెంటనే దవాఖానకు వెళ్లి ట్రీట్‌మెంట్ చేయించుకొని ఎమ్మెల్యే వివేక్‌ను కలిసేందుకు వెళ్లానని, కానీ ఆ రోజు రాత్రి ఎమ్మెల్యే చెన్నూర్‌లో ఉండడంతో కలవడం కుదరలేదన్నారు. మరుసటి రోజు భీమారంలో ఎమ్మెల్యే ఉన్నారని తెలుసుకొని వెళ్లిన అశోక్‌కు చేదు అనుభవం ఎదురైంది. సార్ నా చేతికి గాయమైంది. మనవాళ్లు కార్ ర్యాష్‌గా నడపడంతో పాపకు, నాకు దెబ్బలు తగిలాయని చెప్పగా, ఎమ్మెల్యే వివేక్ ''నన్ను బద్నాం చేయడానికి ఇలా చేస్తున్నావా'' అంటూ ఆగ్రహించారని అశోక్ చెబుతున్నాడు. కాంగ్రెస్ కార్యకర్తనైన తనకే ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లే న్యాయం చేయలేదంటూ ఆరోపిస్తున్నాడు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఓ బట్టల షాపులో పని చేస్తూ, కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతున్న తననే ఎమ్మెల్యే అలా అనడం బాధేసిందన్నారు. బర్త్‌డే రోజు హ్యాపీగా సెలబ్రేట్ చేసుకోవాల్సిన పాప దవాఖాన పాలైపోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. మరి ఇప్పటికైనా కాంగ్రెస్ కార్యకర్త అశోక్ కుటుంబానికి ఎమ్మెల్యే వివేక్ న్యాయం చేస్తారా..? లేక పట్టీపట్టనట్లు వ్యవహరిస్తారా? అనేది తేలాల్సి ఉంది.

ఎంసెట్‌లో ర్యాంక్ రాకపోవడంతో విద్యార్థిని ఆత్మహత్య

చెన్నూర్ రూరల్, జూలై 5 : చెన్నూర్ మండలం దుగ్గెపల్లి గ్రామానికి చెందిన వీరవేయ శ్రీజ అనే విద్యార్థిని (19) ఉరివేసుకుని ఆత్మహత్య చేసకుంది. చెన్నూర్ సీఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. వీరవేన శ్రీజ బెల్లంపల్లిలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసింది. తరువాత ఎంసెట్‌లో ఎంట్రెన్స్ పరీక్ష రాసింది. సరైన ర్యాంక్ రాకపోవడంతో మనస్థాపానికి గురై శ్రీజ శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని మృతి చెందినట్లు సీఐ రవీందర్ తెలిపారు. ఐలయ్య లక్ష్మీ తల్లిదండ్రులకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆరు నెలల క్రితం పెద్ద కుమార్తె సింధుకు వివాహం చేశారు. శ్రీజ రెండో కుమార్తె.. తండ్రి ఐలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు సీఐ తెలిపారు.

ముందస్తు అరెస్టులు.. ఠాణాలకు తరలింపు

- పోలీసుల అదుపులో బీఆర్ఎస్వీ, బీజేవైఎం, ఎస్ఎఫ్ఐ, విద్యార్థి సంఘాల నాయకులు
- కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు
- హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్

చెన్నూర్ టౌన్, జూలై 5 : పోలీసుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్వీ నాయకులు పేర్కొన్నారు. పలు డిమాండ్ల సాధన కోసం హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించే నిరుద్యోగ ధర్నాకు వెళ్తున్న తమను చెన్నూర్ పోలీసులు గురువారం అర్ధరాత్రి అరెస్టు చేసి చెన్నూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారని తెలిపారు. అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షుడు ఎండీ నాయబ్, కొప్పుల రవీందర్, ఎనగందుల ప్రశాంత్, పొగాకు కిరణ్, చినాల ప్రశాంత్ రెడ్డి ఉన్నారు.

బీజేవైఎం నాయకులు అరెస్ట్

బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ శ్రీపాల్, నాయకులు తుమ్మ చిరంజీవిని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

హాజీపూర్, జూలై 5 : హైదరాబాద్‌లో శుక్రవారం తలపెట్టిన నిరుద్యోగ ధర్నా నేపథ్యంలో హాజీపూర్‌లో విద్యార్థి సంఘం నాయకులు అలిశెట్టి కోరి, బీజేవైఎం నాయకులు ఆరెందుల రాజేశ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపెల్లి తిరుపతిని పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

తాండూర్, జూలై 5 : తాండూర్ మండలంలోని నాయకులను పోలీసులు అర్ధరాత్రి ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, తెలంగాణ నిరుద్యోగ ఫోరం (టీఎన్ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీకృష్ణదేవరాయులు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏమూర్ల ప్రదీప్, మండలాధ్యక్షుడు మామిడి విఘ్నేష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శులు గుండా బాలకృష్ణ, అడ్వాల సతీశ్, మండల కార్యదర్శి ఎలిగేటి నరేశ్ తదితరులు ఉన్నారు.

నస్పూర్,జూలై 5 : విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన

చెన్నూర్ పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ నాయకులు



చెన్నూర్‌లో నినాదాలు చేస్తున్న బీజేవైఎం నాయకులు

హాజీపూర్ : పోలీసుల అదుపులో విద్యార్థి సంఘాల నాయకులు

వారిలో విద్యార్థి సంఘాల నాయకులు వంశీ, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

దండేపల్లి, జూలై 5 : అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని పీడీఎస్యూ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల తిరుపతి అన్నారు. నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో తలపెట్టిన ఆందోళనకు వెళ్లకుండా విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయడం దారుణమన్నారు. నిరుద్యోగ సమస్యలపై ఆందోళనలు చేస్తుంటే ప్రభుత్వం భయపడి పోలీసుల సహకారంతో ముందుస్తు అరెస్టులు చేయడం హేయమన్నారు. అక్రమ అరెస్టులను పీడీఎస్యూ ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఖండిస్తుందన్నారు. నిరుద్యోగ సమస్యలు పరిష్కరించకుంటే మరిన్ని ఆందళోన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జూలై 5 : తెలంగాణ పబ్లిక్ కమిషన్ ముట్టడికి వెళ్తున్న విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టు అయిన వారిలో నాయకులు జగజంపుల తిరుపతి, ఆత్మకూరి చిరంజీవి, ప్రణయ్ కుమార్, ప్రశాంత్, అయ్యూబ్ ఖాన్, నాగరాజు, గడ్డల ప్రణయ్ ఉన్నారు.

జన్నారం, జూలై 5 : మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నిరుద్యోగ సంఘాల నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో ముడుగు ప్రవీణ్, చంద్రశేఖర్, పవన్, మనీష్, నితిన్ ఉన్నారు.

కన్నెపల్లి, జూలై 5 : మండలానికి చెందిన విద్యార్థి నాయకులు నరేశ్‌గౌడ్, ప్రశాంత్‌ను కన్నెపల్లి పోలీసులు అరెస్టు చేసి

మందమర్రి: పోలీసుల అదుపులో విద్యార్థి సంఘాల నాయకులు

శ్రీరాంపూర్‌లో విద్యార్థి సంగం నాయకున్ని అధుపులోకి తీసుకున్న పోలీసులు

పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ అక్రమ అరెస్టులను ఖండిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

మందమర్రి, జూలై 5: మందమర్రి పోలీసులు అర్ధరాత్రి విద్యార్థి సంఘాల నాయకుల ఇండ్లపై దాడులు చేసి అదుపులోకి తీసుకొని ధర్నాకు వెళ్లకుండా అడ్డుకున్నారు. బీఆర్ఎస్‌వై పట్టణ అధ్యక్షుడు భట్టు రాజ్‌కుమార్, బీజేఎస్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బచ్చల ప్రవీణ్‌కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ అభిరాను పోలీసులు ముందస్తు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

నస్పూర్, జూలై 5 : హైదరాబాద్‌లోని టీజీపీఎస్సీ ముట్టడికి వెళ్తున్న విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పీడీఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణలో నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని, డీఎస్సీ కనీసం 45 రోజులు పొడిగించాలని, గురుకుల అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని కోరారు.

శ్రీరాంపూర్, జూలై 5: టీజీపీఎస్సీ ముట్టడి నేపథ్యంలో శ్రీరాంపూర్‌లో శుక్రవారం టీబీఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాగిరి రాజేశ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ ఠాణాకు తరలించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ సన్నీగౌడ్, యువజన నాయకులు రాగిడి రాజును సైతం అదుపులోకి తీసుకున్నారు.

నాలుగు వాహనాలు సీజ్

హాజీపూర్, జూలై 5 : గుడిపేట వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో నంబర్ లేని నాలుగు వాహనాలను సీజ్ చేసినట్లు హాజీపూర్ ఎస్ఐ గోపతి సురేశ్ తెలిపారు. ఈ వాహనాల తనిఖీల్లో వాహనాలకు సంబంధించిన ధృవీకరణ పత్రాలతో పాటు పొల్యూషన్ పత్రాలను పరిశీలించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

రైలు ప్రమాదంలో వ్యక్తి మృతి

మంచిర్యాల అర్బన్, జూలై 5 : రైలు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే సబ్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ తెలిపారు. శుక్రవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫాబాద్‌కు చెందిన అల్లాంకర్ ప్రభాకర్ (38) నాలుగు సంవత్సరాల క్రితం కూలీ పని కోసం భార్య పిల్లలతో మంచిర్యాల పాత గర్మిళ్లలో కిరాయి ఇంట్లో ఉంటున్నాడు. కూలీ పని చేసుకుంటూ జీవితం గడుపుతున్నాడు. భార్య బిడ్డలను పోషించలేక కుటుంబ కలహాలతో మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది జూన్ 30న బల్లార్ష వైపు వెళ్లే రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. తలకు బలమైన గాయాలై 108 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ దవాఖాన మంచిర్యాలకు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడికి భార్య దుమన్, ఇద్దరు కొడుకులు రాజ్‌కుమార్, సాయి ఉన్నారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే సబ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

రైతులను మోసం చేసి వ్యక్తిపై కేసు నమోదు

జన్నారం, జూలై 5 : పొనకల్ పీఏసీఎస్‌లో బాదంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు గందూరి రవిపైన పీఏసీఎస్ చైర్మన్ అల్లం రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజవర్ధన్ తెలిపారు. చింతలపల్లె గ్రామానికి చెందిన రైతుల ధాన్యం డబ్బులు రూ.12 లక్షలు ఇతర రైతుల బ్యాంక్ ఖాతాలో జమ చేసుకొని దుర్వినియోగం చేసిన గందూరి రవిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మూడు గంటలు విద్యుత్ అంతరాయం

మంచిర్యాల అర్బన్, జూలై 5 : మాత శిశు దవాఖానలో బుధవారం మూడు గంటలు మాత్రమే విద్యుత్ అంతరాయం తలెత్తిందని మంచిర్యాల జిల్లా ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ హరీశ్ చంద్రా రెడ్డి అన్నారు. శుక్రవారం మంచిర్యాలలోని ప్రభుత్వ దవాఖానలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంసీహెచ్‌లో 3వ తేదీన విద్యుత్ సరఫరాలో సమస్య తలెత్తిన మాట వాస్తవమేనని, ఆ రోజు విద్యుత్ శాఖ అధికారుల సమన్వయంతో ఆ సమస్యను పరిష్కరించామని తెలిపారు. సమస్య పరిష్కరించిన తర్వాత మళ్లీ ఎలాంటి సమస్య తలెత్తలేదని వెల్లడించారు. కార్యక్రమంలో ఎంసీహెచ్ ఆర్ఎంవో భీష్మా, జీజీహెచ్ ఆర్ఎంవో శ్రీమన్నారాయణ, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే హరీశ్‌బాబు జన్మదిన వేడుకలు

సిర్పూర్(టీ), జూలై 5 : మండల కేంద్రంలో బీజేపి నాయకులు, కార్యకర్తలు శుక్రవారం సిర్పూర్(టీ) ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ప్రాంతంలో కేక్ కట్ చేశారు. అనంతరం సిర్పూర్(టీ) సామాజిక దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు ఎల్ములే శంకర్, నాయకులు నానయ్య, అశోక్, మహేశ్‌యాదవ్, రవి, రాజశేఖర్, ప్రశాంత్, మహేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల అక్రమ బ్రిక్స్‌ను సీజ్ చేయాలి

పెంచికల్ పేట్, జూలై 5: బీజేపీ నాయకులు మాజీ ఎంపీటీసీ సముద్రాల సత్యనారాయణ మండల కేంద్రంలోని ఎల్కపల్లి గ్రామ శివారు ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 61 విస్తీర్ణం ఎకరం కబ్జా చేసి అందులో ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా ష్లయాస్ ఇటిక తయారీ కేంద్రం, రెవెన్యూ ఫారెస్ట్ ఎలాంటి అనుమతులు లేకుండానే విద్యుత్ లైను అక్రమంగా ఏర్పాటు చేసుకొని ఉచిత ఇసుక వాడుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. మరోవైపు అక్రమంగా భూకబ్జా చేసి కార్యాలయ నిర్మాణానికి భూమి లేకుండా చేశారని ప్రభుత్వ భూమిని కాపాడాలని మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం తహసీల్ కార్యాలయంలో ఆర్ఐ గోపాల్‌కు, ఫారెస్ట్ కార్యాలయంలో ఫారెస్ట్ అధికారులకు, విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ మాజీ సర్పంచ్‌లు జాజిమొగ్గ శ్రీనివాస్, ఉపాసి సంజీవ్, చంద్రమౌళి, సుధాకర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బండు, నాయకులు రాజన్న, వెంకటాచలం, సదాశివ్, పూదరి వెంకటి, బండు, సక్కారం ఉన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోండి

శ్రీరాంపూర్,జూలై 5: టెన్త్‌పాసై హెవీ గూడ్స్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి, మూడేళ్ల అనుభవం ఉన్న పరిసర గ్రామాల నిరుద్యోగ యువకులకు ఉచితంగా వోల్వో, డంపర్, ట్రక్ ఆపరేటర్ శిక్షణ ఇవ్వనున్నామని డీవైజీఎం అరవిందరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిరుద్యోగులు, భూనిర్వాసిత పిల్లలు ఈ నెల 10 లోగా శ్రీరాంపూర్ ఎంవీటీసీలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు లోపు వారు అర్హులన్నారు.

నేడు టీబీజీకేఎస్ ధర్నా

శ్రీరాంపూర్, జూలై 5: గనుల వేలాన్ని వ్యతిరేకిస్తూ శనివారం శ్రీరాంపూర్ జీఎం ఆఫీస్ ఎదుట ధర్నా చేస్తామని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సురేందర్‌రెడ్డి హాజరుకానున్నారని, కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

జోడ వాగు బ్రిడ్జి, రోడ్డును పరిశీలన

భీమారంలోని జోడవాగులను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణతో కలిసి ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పరిశీలించారు. రెండు రోజుల్లో మరమ్మతులు పూర్తి చేయాలని, అటవీ ప్రాంతం కావడంతో పర్మిషన్లు కాంట్రాక్టర్ చెప్పినట్లు వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పర్మిషన్ లేదని టెండర్‌లో నుంచి తీసివేయడం జరిగిందని, మధుకన్ కంపెనీతో మాట్లాడినట్లు తెలిపారు. రోడ్డు మరమ్మతులు చేయడానికి రూ. 1.08 కోట్లు మంజూరు చేయించినట్లు వారు తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో చాలా చోట్ల అటవీశాఖ అనుమతులు అవసరం ఉందని అధికారులు సైతం అనుకూలంగా ఉన్నట్లు వారు స్పష్టం చేశారు. గతంలో ఏ నాయకుడు ఇక్కడ పర్మిషన్ కోసం డిల్లీ వెళ్లి మాట్లాడలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజ్ కుమార్, ఉష్కమల్ల శ్రీనివాస్, రమేశ్, నరేశ్, సమ్మయ్య, వేల్పుల శ్రీనివాస్, తనుగుల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు చేయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

పెంచికల్ పేట్, జూలై 5: చేతగాని ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయిస్తున్నదని బీజేవైఎంమండలాధ్యక్షుడు పాలే సంతోష్, ఉపాధ్యక్షులు పాగిడే కాంతారావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరుద్యోగ సమస్యపై ధర్నా కార్యక్రమం ఉంటే పోలీసులు ఉదయం 6 గంటలకు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు. అరెస్తులో చేసిన వారిలో బీజేపీ మండలాధ్యక్షుడు జునుగరి మధుకర్, రాజన్న, ప్రభాకర్, గణపురం వెంకన్న, జునుగరి ప్రభాకర్, రాజేశ్, దుర్గం శోభన్, శ్రీకాంత్ ఉన్నారు.

మండల ప్రత్యేకాధికారిగా వెంకటపతి

వాంకిడి, జూలై 5: మండల ప్రత్యేకాధికారిగా మిషన్ భగీరథ ఈఈ వెంకటపతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేక అధికారి వెంకటపతిని ఎంపీడీవో వీవీ వరలక్ష్మి, ఏపీవో శ్రావణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ లింగయ్య, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

రుణ ప్రణాళిక లక్ష్యం 6వేల 66 కోట్ల రూపాయలు

నస్పూర్, జూలై 5 : మంచిర్యాల జిల్లా రుణ ప్రణాళిక లక్ష్యం 6వేల 66 కోట్ల రూపాయలు నిర్దేశించడం జరిగిందని, బ్యాంకర్లు తమకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేలా కృషి చేయాలన్ని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో బ్యాంకర్లతో రుణాల లక్ష్య సాధనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లక్ష్యాలను సాధించే దిశగా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. మార్చి 31, 2024 నాటికి 4,540 కోట్ల రూపాయలు రుణాలు అందించడం జరిగిందని తెలిపారు. అలాగే ప్రభుత్వం రైతులు, వ్యాపారస్తులు పీఎంజీపీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్‌లతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పథకాల కోసం అభ్యర్థులు చేసుకున్న దరఖాస్తులను త్వరగా పరిశీలించి

మాట్లాడుతున్న మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్డీవో శేషాద్రి, ఆర్‌బీఐ ఏజీఎం సాయితేజరెడ్డి, నాబార్డు డీడీఎం వీరభద్రుడు, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ తిరుపతి పాల్గొన్నారు.

సాంఘిక దురాచారాలపై అవగాహన

మందమర్రి రూరల్, జూలై 5 : చిర్రాకుంట గ్రామంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ కళాబృందంచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో సాంఘిక దురాచారాలు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలు, లైంగిక వేధింపులు, గంజాయి, గుడుంబా, జూదం, ఆత్మహత్యల నివారణతో పాటు మహిళలకు వివిధ చట్టాల గురించి వివరించారు. కళాబృందం సభ్యులు ఆటాపాటల ద్వారా చైన్యవంతం చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజశేఖర్,ఏఎస్ఐ మల్లేశం, పోలీస్ కళాబృందం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వంద పడకల దవాఖాన నిర్మిస్తాం

కాగజ్‌నగర్, జూలై 5: కాగజ్‌నగర్‌లోని ఎల్లాగౌడ్ తోట లోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఏరియా దవాఖానగా మారుస్తామని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు అన్నారు. కాగజ్‌నగర్‌లోని పటేల్ గార్డెన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదిలాబాద్ ఎంపీ నగేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీ నగేశ్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తానని, రైల్వే రహదారుల సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు సిందం శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జూలై 5: కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని డీపీవో కార్యాలయంలో జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ నిషేధిత గుట్కా, గంజాయి, గడ్డి మందు, నకిలీ విత్తనాలు, దేశీదారు, అక్రమ ఇసుక రవాణా, అక్రమ పశువుల రవాణాపై నిరంతర నిఘూపెట్టి కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో టాస్క్‌ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్, ఎస్ఐ వెంకటేశ్, గంగన్న, కానిస్టేబుళ్లు మధు, రమేశ్, సంజీవ్ పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే సంపూర్ణ అభివృద్ధి

తిర్యాణి, మే 5: సమిష్టి కృషితోనే సంపూర్ణ అభివృద్ధికి పాటు పడాలని కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అధికారులకు సూచించారు. కుమ్రంభీం భవనం వద్దకు శాఖల అధికారులు, ఆదివాసీ ప్రజలతో శుక్రవారం ర్యాలీగా వెళ్లారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం తిర్యాణి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నీతి అయోగ్ సంపూర్ణ అభియాన్ తొలి 90 రోజుల నిర్దేశిత ప్రగతి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, డీఎఫ్‌వో నీరజ్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. మండలంలో విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారత, శిశు సంక్షేమం తదితర శాఖల వారీగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మండలంలోని పంగిడిమాధర నీటి ట్యాంకును ప్రారంభించారు. తిర్యాణి నుంచి గుండాల, త్రిఇంక్లైన్, వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆదివాసీ నాయకుడు పెందోర్ ధర్మూ ఎంపీడీవో కార్యాలయం వద్ద రోడ్డుపై పడుకొని నిరసన తెలిపాడు. కలెక్టర్ కాళ్లపై పడి విన్నవించారు. సమస్యలు పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ప్రయోజనాలపై అవగాహన

రెబ్బెన, జూలై 5 : హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అందించే ప్రయోజనాలపై కాంట్రాక్టర్లు, కాంట్రాక్టు ఉద్యోగులకు అవగాహన కల్పించడం జరిగిందని బెల్లంపల్లి ఏరియా ఇన్‌చార్జి జీఎం మచ్చగిరి నరేందర్ పేర్కొన్నారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలో గల కాన్ఫరెన్స్‌హాల్ లో శుక్రవారంకాంట్రాక్టర్లు, కాంట్రాక్టు ఉద్యోగులకు ఇటీవల సింగరేణి యాజమాన్యం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌తో చేసుకున్న ఒప్పందం గురించి క్షుణంగా వివరించారు. కార్యక్రమంలో ఖైరిగూడ ఓసీపీ పీవో సత్యనారాయణ, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్‌బెహరా, డీజీ